


# నా దేవా

**మూల వాక్యము:-**

**మత్త 27:46** ఇంచుమించు మూడు గంటలప్పుడు యేసు ఏలీ, ఏలీ లామా సబక్తానీ అని బిగ్గరగా కేక వేసెను. ఆ మాటకు **"నా దేవా", "నా దేవా"** నన్నెందుకు చెయ్యి విడిచితివని అర్థము.

**కీర్తన 22:1** **"నా దేవా", నా "నా దేవా",** నీవు నన్నేల విడనాడితివి? నన్ను రక్షింపక నా ఆర్త ధ్వని వినక నీవేల దూరముగా నున్నావు.

దేవుడు సమస్త జీవరాశులకు దేవుడైయున్నాడు.అవి పరలోకమందున్నవైనను, భూమి మీద ఉన్నవైనను అన్నిటిని అందరికి దేవుడైయున్నాడు. కాని ఎవరైతే ఆ దేవునిని చూచి **"నా దేవా"** అని పిలిచి మొఱ్ఱ పెట్టుకున్నారో ఆయన ప్రత్యేకంగా వారికి దేవుడైపోయాడు. అంటే నీవు నేను **"నా దేవా"** అని ఆయనను పిలిచినప్పుడు ఆ దేవుడు నాకు సొంతమైపోతాడు, నీకు సొంతమైపోతాడు. దేవునిని మనము సొంతం చేసుకోవాలంటే ఆయనను **"నా దేవా","నా దేవా"** అని పిలువవలసి ఉన్నది. పరిశుద్ధ గ్రంథంలో యేసు క్రీస్తు కూడా **"నా దేవా"** అని పిలుస్తూ ప్రార్థిస్తున్నాడు. ఇంకా పరిశుద్ధ గ్రంథంలో ఎవరెవరు **"నా దేవా"** అని పిలిచి ప్రార్థించారో వాక్యములో గమనిద్దాం.

## I . ప్రవక్తలు నా దేవా అని ప్రార్థించుట:-

**1. హబక్కూకు చేసిన ప్రార్థన:- హబ:- 1:12**

యెహోవా **"నా దేవా"**, నా పరిశుద్ధ దేవా, ఆది నుండి నీవున్న వాడవు కావా? మేము మరణము నొందము; యెహోవా, తీర్పు తీర్చుటకు నీవు వారిని నియమించియున్నావు; ఆశ్రయ దుర్గమా, మమ్మును దండించుటకు వారిని పుట్టించితివి.

**2. యోనా చేసిన ప్రార్థన:- యోనా:- 2:6**

నేను మరెన్నటికిని ఎక్కి రాకుండ భూమి గడియలు వేయబడియున్నవి; పర్వతముల పునాదులలోనికి నేను దిగియున్నాను. **"నా దేవా"**, యెహోవా, నీవు నా ప్రాణము కూపములో నుండి పైకి రప్పించియున్నావు.

**3. దానియేలు చేసిన ప్రార్థన:- దాని:- 9:19**

ప్రభువా ఆలకింపుము, ప్రభువా క్షమింపుము, ప్రభువా ఆలస్యము చేయక చెవి యొగ్గి నా మనవి చిత్తగించుము. **"నా దేవా"**, యీ పట్టణమును ఈ జనమును నీ పేరు పెట్టబడినవే; నీ ఘనతను బట్టియే నా ప్రార్థన వినుమని వేడుకొంటిని.

**4. ఏలీయా చేసిన ప్రార్థన:- 1రాజు:- 17:20,21**

యెహోవా **"నా దేవా"**, నన్ను చేర్చుకొనిన యీ విధవరాలి కుమారుని చంపునంతగా ఆమె మీదికి కీడు రాజేసితివా అని యెహోవాకు మొఱ్ఱపెట్టి ఆ చిన్న వాని మీద మమ్మారు తాను పారచాచుకొని - యెహోవా **"నా దేవా"**, నా మొఱ్ఱ ఆలకించి యీ చిన్న వానికి ప్రాణము మరల రానిమ్మని యెహోవాకు ప్రార్థింపగా

## II. రాజులు నా దేవా అని ప్రార్థించుట:-

### ❖ దావీదు నా దేవా అని చేసిన స్తుతి మరియు ప్రార్థన:-

- **కీర్తన 71:22** **"నా దేవా"**, నేను కూడా నీ సత్యమును బట్టి స్వరమండల వాద్యముతో నిన్ను స్తుతించెదను. ఇశ్రాయేలు పరిశుద్ధ దేవా, సితారతో నిన్ను కీర్తించెదను.
- **కీర్తన 43:4** అప్పుడు నేను దేవుని బలిపీఠము నొద్దకు నాకు ఆనంద సంతోషములు కలుగజేయు దేవుని యొద్దకు చేరుదును. దేవా **"నా దేవా"**, సితారా వాయించుచు నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించెదను.
- **కీర్తన 145:1** రాజువైన **"నా దేవా"**, నిన్ను ఘనపరచెదను. నీ నామమును నిత్యము సన్నుతించెదను.
- **కీర్తన 25:2** **"నా దేవా"**, నీ యందు నమ్మికయుంచియున్నాను. నన్ను సిగ్గుపడనియ్యకుము. నా శత్రువులను నన్ను గూర్చి ఉత్సహింపనియ్యకుము.
- **కీర్తన 7:1** యెహోవా **"నా దేవా"**, నేను నీ శరణుజొచ్చియున్నాను. నన్ను తరుము వారి చేతిలో నుండి నన్ను తప్పించు వాడెవడును లేకపోగా
- **కీర్తన 22:2** **"నా దేవా"**, పగలు నేను మొఱ్ఱపెట్టుచున్నాను రాత్రి వేళను నేను మౌనముగా నుండుట లేదు. అయినను నీవు నాకుత్తరమియ్యకున్నావు.
- **కీర్తన 5:2** నా రాజా **"నా దేవా"**, నా ఆర్త ధ్వని ఆలకించుము. నిన్నే ప్రార్థించుచున్నాను.

### ❖ నా దేవా అని దావీదు చేసిన వేడుకోలు:-

- ✓ **కీర్తన 13:3** యెహోవా **"నా దేవా"**, నా మీద దృష్టియుంచి నాకుత్తరమిమ్ము.
- ✓ **కీర్తన 38:16** ప్రభువా **"నా దేవా"** నీవే ఉత్తరమిచ్చెదవు. నన్ను బట్టి వారు సంతోషించకపోదురు గాక.
- ✓ **కీర్తన 86:2** నేను నీ భక్తుడను నా ప్రాణము కాపాడుము. **"నా దేవా"**, నిన్ను నమ్ముకొనియున్న నీ సేవకుని రక్షింపుము.
- ✓ **కీర్తన 71:4** **"నా దేవా"**, భక్తిహీనుల చేతిలో నుండి నన్ను రక్షింపుము. కీడు చేయు వారి పట్టులో నుండి బలాత్కారుని పట్టులో నుండి నన్ను విడిపింపుము.
- ✓ **కీర్తన 59:1** **"నా దేవా"**, నా శత్రువుల చేతిలో నుండి నన్ను తప్పింపుము. నా మీద పడు వారికి చిక్కకుండ నన్ను ఉద్ధరించుము.
- ✓ **కీర్తన 86:13** ప్రభువా, **"నా దేవా"**, నా యెడల నీవు చూపిన కృప అధికమైనది పాతాళపు అగాధము నుండి నా ప్రాణమును తప్పించియున్నావు.
- ✓ **కీర్తన 71:12** దేవా, నాకు దూరముగా ఉండకుము. **"నా దేవా"**, నా సహాయమునకు త్వరపడి రమ్ము.
- ✓ **కీర్తన 35: 24** యెహోవా **"నా దేవా"**, నీ నీతిని బట్టి నాకు న్యాయము తీర్చుము. నన్ను బట్టి వారు సంతోషింపకుందురు గాక.
- ✓ **కీర్తన 38:21** యెహోవా నన్ను విడువకుము **"నా దేవా"**, నాకు దూరముగా నుండకుము.

✓ **కీర్తన 40:17** నేను శ్రమలపాలై దీనుడనైతిని ప్రభువు నన్ను తలంచుకొనుచున్నాడు. నాకు సహాయము నీవే నా రక్షణకర్తవు నీవే. **"నా దేవా"** ఆలస్యము చేయకుము.

**దావీదు పైన చెప్పబడిన రీతిగా "నా దేవా" అని స్తుతించి, ప్రార్థించటం ద్వారానే అనేక ఆపదలలో నుంచి రక్షించబడ్డాడు. తప్పించబడ్డాడు. విడిపించబడ్డాడు. హెచ్చించబడ్డాడు.**

సొలొమోను చేసిన ప్రార్థన:- **1రాజు 8:28**

అయినను యెహోవా **"నా దేవా"**, నీ దాసుడనైన నా ప్రార్థనను విన్నపమును అంగీకరించి, యీ దినమున నీ దాసుడనైన నేను చేయు ప్రార్థనను పెట్టు మొఱ్ఱను ఆలకించుము.

## III. భక్తి గల వారు నా దేవా అని ప్రార్థించుట:-

- **ఎజ్రా 9:6** **"నా దేవా"**, **"నా దేవా"** నా ముఖము నీ వైపు ఎత్తి కొనుటకు సిగ్గుపడి ఖిన్నుడనైయున్నాను. మా దోషములు మా తలలకు పైగా హెచ్చియున్నవి, మా అపరాధము ఆకాశమంత యెత్తుగా పెరిగియున్నది.
- **నెహె 5:19** **"నా దేవా"** ఈ జనులకు నేను చేసిన సకలమైన ఉపకారములను బట్టి నాకు మేలు కలుగునట్లుగా నన్ను దృష్టించుము.
- **నెహె 6:14** **"నా దేవా"**, వారి క్రియలను బట్టి టోబీయాను సన్బల్లటును నన్ను భయపెట్టవలెనని కనిపెట్టి ఉన్న ప్రవక్తలను నోవద్యా అను ప్రవక్తిని జ్ఞాపకము చేసికొనుము.
- **నెహె 13:14** **"నా దేవా"**, ఈ విషయములో నన్ను జ్ఞాపకముంచుకొని, నా దేవుని మందిరమునకు దాని ఆచారముల జరుగుబాటునకును నేను చేసిన ఉపకారములను మరువకుండుము.
- **నెహె 13:22** అప్పుడు తమ్మును తాము పవిత్రపరచుకొనవలెననియు, విశ్రాంతి దినమును ఆచరించుటకు వచ్చి గుమ్మములను కాచుకొనవలెననియు లేవీయులకు నేను ఆజ్ఞాపించితిని. **"నా దేవా"**, ఇందును గూర్చియు నన్ను జ్ఞాపకముంచు కొని నీ కృపాతిశయము చొప్పున నన్ను రక్షించుము.
- **నెహె 13:29** **"నా దేవా"** వారు యాజక ధర్మమును, యాజక ధర్మపు నిబంధనను, లేవీయుల నిబంధనను అపవిత్రపరచిరి గనుక వారిని జ్ఞాపకముంచుకొనుము.
- **నెహె 13:31** మరియు కావలసి వచ్చినప్పుడెల్ల కట్టెల అర్పణను ప్రథమ ఫలములను తీసికొని వచ్చునట్లుగా నేను నియమించితిని. **"నా దేవా"** మేలుకై నన్ను జ్ఞాపకముంచుకొనుము.

**ఎజ్రా, నెహెమ్యాలు "నా దేవా" అని మొఱ్ఱ పెట్టుట ద్వారా పాడైపోయిన యెరూషలేము దేవాలయ మును మరియు యెరూషలేము ప్రాకారములను కట్టగలిగినారు.**

## ముగింపు:-

**"నా దేవా"** అని మొఱ్ఱపెట్టిన వారందరు స్తుతించిన వారందరు దేవుని యొద్ద నుండి గొప్ప కార్యముల ను తమ జీవితాలలో అనుభవించారు. మనము కూడా **"నా దేవా"** అని స్తుతించి ప్రార్థించి దేవుని యొద్ద నుండి గొప్ప ఆశీర్వాదాలు పొందుకుందాం. అట్టి కృప పరిశుద్ధాత్మ దేవుడు మనకందరికి అనుగ్రహించును గాక. ఆమేన్...